నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం ఏప్రిల్ 10, 2025

ప్రజల మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత: దొంతి

నవతెలంగాణ-నర్సంపేట



ప్రజలకు నిత్యం ఉపయోగపడే మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గురిజాల, నర్సంపేట పట్టణం ద్వారకపేటలలో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలోని మూడు గ్రామాలలో రూ.7.5 కోట్లతో నూతన విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామంలో ప్రతి వాడలో ప్రతి ఒక్కరూ కూడా మీటర్ లు తీసుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ముఖ్య ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. గ్రామంలోకి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బొబ్బ రమణారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, తహసిల్దార్ రాజేష్ , ఎంపీడీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన వంట గ్యాస్ ధర ప్రజలపై భారం

సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.50 పెంచడం వల్ల పేద మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే పెరుగుతున్న నిత్యవసర ధరలతో సామాన్య ప్రజానీకం పౌష్టికాహారానికి దూరమవుతుండగా తాజాగా గ్యాస్ బండ ధర పెరగడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఎలా ఉంటారని ప్రశ్నించారు. గ్యాస్ ధర పెంపుదల వల్ల పీఎంయువై లబ్ధిదారులకు ఇతర వినియోగదారులకు భారమేనని దీనివల్ల గ్యాస్ వినియోగదారులకు మాత్రమే కాకుండా సబ్సిడీ కింద సిలిండర్లను అందించిన రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలన్నారు. నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ తేస్తామని చెప్పిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని రకాల సరుకులు వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు.



పంట పొలాలలో తెల్ల గొలుసులను

పరిశీలించిన వ్యవసాయ అధికారులు

-నవతెలంగాణ కథనానికి స్పందన

కృతజ్ఞతలు తెలిపిన రైతులు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని రైతుల వరి పంటలను కాండం తొలుచు పురుగు ఆశించి పంటలో గొలుసులు తెలుపుగా మారి ధాన్యం దిగుబడి తగ్గుతుందని తద్వారా రైతులు నష్టపోతున్నారనే కథనాన్ని నవతెలంగాణ దినపత్రికలో బుధవారం 'వరి పంటను ఆశించిన కాండం తొలుచు పురుగు... నష్టాల బారిన రైతులు' అనే శీర్షికతో ప్రచురింపబడింది. స్పందించిన స్థానిక వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ రైతులతో కలసి పంట పొలాలను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నవతెలంగాణ దిన పత్రికతో వారు మాట్లాడారు.. పొలాలలో కొంత మొగ్గి పురుగుతో పాటు కాండం కుళ్లిపోతుందని, దానితో పాటు వివిధ తెగుళ్ల కారణం వలన గొలుసులు తాలుగా మారుతున్నాయని వెల్లడించారు. గొలుసులను సేకరించి పరీక్ష నిమిత్తం శాస్త్రవేత్తలకు చేరవేసినట్లు వారు తెలిపారు. పరీక్ష అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని వారు తెలిపారు. నవతెలంగాణ కథనానికి స్పందించి అధికారులు పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించడంతో రైతులు నవతెలంగాణ దినపత్రికకు కతజ్ఞతలు తెలిపారు.



ఎల్లమ్మ తల్లికి ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మాదిగ కులస్తులు ఏర్పాటుచేసిన ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని విగ్రహ దాత, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామనంద్, మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్ రెడ్డ, పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, సుబ్బారెడ్డి, డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షుడు మేర్గు కుమారస్వామి, పులి నవీన్, రాంబాబు, చీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



తడిసి మొక్కజొన్న, మిర్చి పంటలను

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

దెబ్బతిన్న పంటలపై నష్టపరిహారం చెల్లించాలి:సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నర్సంపేట

మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న, మిర్చి ,వరి, పంటలపై రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు జన్ను రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కళ్లాల్లో తడిచిన మొక్క జొన్నలను సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతి కందేలోపు వడగండ్ల వర్షంతో మొక్కజొన్న పంట తడిసి ముద్దయిందని అన్నారు. మొక్కజొన్న పంటలకి రూ. 3000, మిర్చి రైతులకు రూ.30 వేలు మద్దతు ధర ప్రకటించాలని అన్నార. వీటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాల న్నారు. పరదాలు , కోల్డ్ స్టోరేజీలు పంటలను ఆరబెట్టుకోవడానికి సరైన కల్లాలు లేక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దెబ్బతిన్న పంటలను అధికారులు సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజు , స్వరూప, లక్ష్మి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు



నాగభూషణం ఆశయాలను కొనసాగిస్తాం

- టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సీనియర్ నాయకుడు పెద్దోజు నాగభూషణం ఆశయాలను కొనసాగిస్తామని ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి అన్నారు. ఇటీవల మరణించిన టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకుడు నాగభూషణం సంతాప సభను బుధవారం ఖిలా వరంగల్‌లో టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ అధ్యక్షతన నిర్వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగభూషణం ఏపీటీఎఫ్ సంఘాన్ని తెలంగాణ ప్రాంతానికి విస్తరింప చేయడంలో ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు సామాజిక స్పృహతో సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు నాగభూషణం ప్రజా సంఘాలతో కలిసి పని చేశారని అన్నారు.నాగభూషణం ఆశయ సాధన కోసం టిపిటిఎఫ్ పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు కొండల్ రెడ్డి, హనుమాన్లు, శ్రీనివాసులు, రమేష్, పురుషోత్తం, మల్లయ్య బ్రహ్మచారి, కష్ణయ్య, వినయ్ బాబు, శంకర్, ప్రకాష్ రావు, స్వామి, సదానందం, బండి కోటేశ్వర్, అప్పారావు, జీవన్ గౌడ్, చంద్రమౌళి, దయాకర్, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కట్టెల పొయ్యితో నిరసన

నవతెలంగాణ-నర్సంపేట



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ.50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కట్టెల పొయ్యితో వంట చేస్తూ నిరసన చేపట్టారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర రూ.50, గ్యాస్ ధర 876 నుండి 905 పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11ఏండ్ల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచి ప్రజలపై మోయలేని విధించిందని విమర్శించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని దుయ్యబట్టారు.పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంత వరకు సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు కలకోట అనిల్ ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నాయకులు జగన్నాథం కార్తీక్, గణిపాక విలియం కేరి, బీ. లక్ష్మి, యాక లక్ష్మి, ఐటిపాముల వెంకన్నపస్తం ఎల్లయ్య, సంతోష్, రవి, సాంబయ్య, నర్సింహా రాములు, సరిత పాల్గొన్నారు.

బాలలు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలి

ఏసీపీ నందిరాంనాయక్

నవతెలంగాణ-వరంగల్



బాలలు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని ఏసీపీ నందిరాం నాయక్ అన్నారు.అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో సమాజంలో బాలల నేరాల నివారణ పై అవగాహన సమావేశంను వరంగల్ జిల్లా ఆటోనగర్, కొత్తవాడలోని ప్రభుత్వ బాలుల పరిరక్షణ గృహం ప్రాంగణంలో ప్రభుత్వ పరిరక్షణ గృహాధికారి వి. శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నందిరాం నాయక్ హాజరై ఏసీపీ నందిరాంనాయక్ మాట్లాడుతూ, బాలలను నేరాలలోనికి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం అత్యంత ముఖ్య మని తెలిపారు. ప్రతి బాలుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వాలని, చెడు స్నేహితుల అనుభందాలను దూరంగా ఉంచాలని హితవు పలికారు. ఒక బాలుడు నేరం చేస్తే ఆతని కుటుంబ సభ్యులు కూడా సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ప్రతి బాలుడు తగిన హక్కులు పొందాలి, జీవితాన్ని మార్గనిర్దేశం చేసే ప్రేరణాత్మక కథలు, మానవీయ విలువలను పెద్దల నుంచి తెలుసుకుంటూ ఎదగాలని సూచించారు. అనంతరం మాజీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మండల పరశురాములు మాట్లాడుతూ బాలలు నేరాలలో పాల్పడటానికి వారి కుటుంబ పరిస్థితులు, మానసిక సమస్యలు, సమాజంలో అసహాయ బాలల అభివద్ధి పట్ల ఉండే నిర్లక్ష్యం ప్రధాన కారణాలని అన్నారు. అసహాయ బాలల అభివృద్ధికి ప్రతి స్వచ్ఛంద సంస్థ ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం ద్వారా బాలలలో చట్టపరమైన అవగాహన, నైతిక విలువలు, జీవన విద్య వంటి అంశాలపై మంచి మార్గదర్శనం అందించ బడుతున్నదని అన్నారు.ఈ సమావేశం లో ప్రభుత్వ పరిరక్షణ గృహ ఉపాధ్యాయులు వి. చంద్రరావు పాల్గొన్నారు.

గాలివానతో ఉద్యాన పంటలకు భారీ నష్టం

-ఆదుకోవాలని ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి

నివేదిక అందిస్తామని డివిజనల్ హార్టికల్చర్ ఆఫీసర్ తరుణ్ వెల్లడి

నవ తెలంగాణ-పర్వతగిరి



మండలం లోని చింతనెక్కొండలో మంగళవారం రాత్రి భారీ గాలులు, వర్షానికి తీవ్ర పంట నష్టం జరిగింది. ముగ్గురు రైతులకు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పర్వతగిరి మండలంలో వీచిన భారీ గాలులు, కురిసిన వర్షం కారణంగా ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ముఖ్యంగా అరటి, బొప్పాయి, మామిడి పంటలు భారీగా దెబ్బతిన్నాయి.దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బొప్పాయి పంట పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క రాత్రిలో తన కళ్లెదుటే పంట నేలమట్టం కావడంతో ఆయన తీవ్ర మనోవేదనకు గురయ్యారు. నష్టాన్ని పూడ్చడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన నల్లపు వెంకట్రామనరసయ్య రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న బొప్పాయి పంట కూడా నిన్నటి రాత్రి గాలులకు నేలకొరిగింది. పంట నష్టం తీవ్రంగా ఉండటంతో ఆయన దిగ్భ్రాంతికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన పేరాల దేవేందర్‌రావు అనే రైతు రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న అరటిపంట పూర్తిగా దెబ్బతింది. బలమైన గాలులకు అరటి చెట్లు విరిగిపడటంతో ఆయనకు భారీ నష్టం వాటిల్లింది. జరిగిన నష్టాన్ని తట్టుకునేందుకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని కోరారు. మండల కేంద్ర లోని కరిమిళ్ల సోమేశ్వరరావు అనే రైతుకు 11ఎకరాల్లో మామిడి తోట ఉంది. నిన్నటి రాత్రి వీచిన పెనుగాలులకు మామిడి కాయలు పెద్ద ఎత్తున రాలిపోయాయి. దీనివల్ల ఆయనకు భారీగా నష్టం వాటిల్లింది. .ఈ విషయం తెలుసుకున్న డివిజనల్ హార్టికల్చర్ అధికారి తరుణ్ వెంటనే నష్టపోయిన పంట పొలాలను సందర్శించారు. ఆయన రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట నష్టంపై సమగ్ర నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తామని తెలిపారు.

టైలరింగ్ హబ్‌ల ఏర్పాటు కు చర్యలు చేపట్టండి

నగర్ మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



ఇందిర మహిళా శక్తి పథకం క్రింద గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో టైలరింగ్ హబ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని నగర్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా విభాగానికి చెందిన కమ్యూ నిటీ ఆర్గనైజర్‌లతో మేయర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా దుస్తులు కుట్టడానికి వీలుగా కటింగ్ చేసి అందించడం పాటు కాజా బటన్స్ కుట్టి అందించే మిషన్‌లను బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ఒక్కొక్కటి చొప్పున టైలరింగ్ హబ్ లను(ఒక్కో యూనిట్ రూ.20 లక్షల వ్యయంతో) బల్దియా ఆధ్వర్య లో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ స్కీంలో భాగంగా ప్రభుత్వం వరంగల్ జిల్లాకు మిర్చి ప్రొడక్ట్ ఎంపిక చేసి కోటి రూపాయలు మంజూరు చేసినందున మిర్చి పౌడర్ యూనిట్ స్థాపించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ సూచించారు. స్ట్రీట్ ఫుడ్ యూనిట్ ఏర్పాటు చేయుటకుగాను ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసినందున ఎన్ఐటి వద్ద స్ట్రీట్ ఫుడ్ యూనిట్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జీడబ్ల్యు ఎంసీ పరిధిలోని స్వయం సహాయక మహిళా బందాలకు బల్దియా ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వారికి సారీ రోలింగ్, టైలరింగ్, టై అండ్ డై, మగ్గంవర్కులు, హ్యాండ్ ఎంబ్రాయిడరీలకు సంబంధించి బల్దియా పరిధిలోని కమ్యూనిటీ హాల్‌లో వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గానికి 10, వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి 10, వర్ధన్నపేట నియోజకవర్గానికి 6, పరకాల నియోజకవర్గానికి 3 సెంటర్ల చొప్పున ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రేటర్ నగర పరిధిలో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పండ్లను ఇచ్చే మొక్కలను నాటి వాటి నిర్వహణను ఎస్‌హెచ్‌జీలు చూసేలా ప్రణాళిక లు సిద్ధం చేయాలని హార్టికల్చర్ అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అలివేలు హార్టిక ల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, టీఎంసీ రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీలత, సఫియా, రమ, సకినాల రమేష్, నాగరాజు, రాజ్ కుమార్ అలీ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-నర్సంపేట



మహిళలు సాధనతో అన్ని రంగాల్లో రాణించవచ్చని విజ్‌డమ్ హైస్కూల్ డైరెక్టర్ ఎస్డీ జావెద్ అన్నారు. బుధవారం విజ్ డమ్ హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో పుస్తక మిత్ర (షీరోస్), లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో 50మంది విద్యార్థులు ఏకపాత్రాభినయ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా జావెద్ మాట్లాడుతూ పట్టుదలే ఆయుధంగా, విజయ శిఖరాలను అధిరోహించి మార్గ దర్శకులుగా నిలిచిన మగువల మహోన్నత చరితలు నిత్య పౌరాయణ ీయాలన్నారు.అతివల మహోన్నత చరితను వివరిస్తూ, మేము సైతం వీరిని స్ఫూర్తిగా తీసుకుంటూ, చక్కటి కృషితో రాణించి భారత దేశ చరిత్రలో నిలుస్తామని ఈ బాలికలు ప్రతిజ్ఞ పూనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లీడ్ లైబ్రరీ ఫౌండర్, కవి కాసుల రవికుమార్ మాట్లాడుతూ హీరోస్ గురించి మనం తరచుగా మాట్లాడుకుంటామని, ప్రపంచ చరిత్రను తిరగరాసిన మహిళలను వెలుగులోకి తెస్తూ నేటి మహిళల్లో స్ఫూర్తినింపడమే షీరోస్ ముఖ్య ఉద్దేశ్యమన్నరు. డాక్టర్ సి.ఏ ప్రసాద్ నేతత్వంలో, లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు .విద్యార్థులు నిరంతరం టెలివిజన్, ఫోన్ లతో సమయం వధా చేయకుండా పుస్తకాలే తమ మిత్రులుగా తమ విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. తద్వారా మానసిక రుగ్మతల నుండి దూరం కావచ్చన్నారు. బాలికలు ప్రారంభ దశ నుండే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని కేవలం చదువుల్లోనే తమ ప్రతిభను చూపక, తాము కోరుకున్న రంగాల్లో ప్రావీణ్యతను కనబరిచి వెలుగులోకి రావచ్చన్నారు. తదనంతరం అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, ఏకపాత్రాభి నయంతో రాణించిన పాఠశాల విద్యార్థినిలను లీడ్ లైబ్రరీ ద్వారా చక్కని పుస్తకాలను బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, గైడ్ టీచర్స్ రవీందర్, సుకన్యలతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దారిలో ముళ్లపొదల తొలగింపు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలో మంగళవారం వీచిన ఈదురుగాలులతో మండల పరిషత్ కార్యాలయానికి పోయే దారి ముళ్లపదలతో మూసుకుపోవడంతో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది బుధవారం తొలగించి శుభ్రం చేసుకున్నారు. ఎంపీఓ దయాకర్ టైపిస్ట్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది కలిసి ముళ్లపదలను తొలగించి రహదారిని సక్రమంగా చేశారు. మండల పరిషత్ కార్యాలయానికి పోయేదారినీ స్వయంగా అధికారులు ముళ్లపొదలను తొలగించడంతో పాలూరు అధికారుల పనితీరును ప్రశంసించారు. అలాగే గ్రామాల్లోని వెళ్లే ప్రధాన రహదారి సైతం చెట్లతో మునిగిపోయాయని గ్రామపంచాయతీలు వాటిని తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జాబ్‌మేళాను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు అజీమ్

నవతెలంగాణ-వరంగల్

జాబ్ మేళాను దివ్యాంగు లు సద్వినియోగం చేసుకోవాలని నవతెలంగాణ వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ అన్నారు. వరంగ ల్ పాపయ్య పేట చమన్ లో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న జరిగే జాబ్ మేళాకు వికలాంగులందరూ ఉద్యోగం కోసం దరఖాస్తులు చేసుకువాలని తెలిపారు. మంత్రి కొండా సురేఖ, కొండా మురళి దంపతులు జాబ్ మేళా పెట్టించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.జాబ్ మేళా లో వికలాంగులకు అవకాశం కల్పించాలని అన్నారు.

జై బీమ్, జై బాబు, జై సంవిదాన్ పాదయాత్రను జయప్రదం చేయండి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

జై భీమ్, జై బాబు, జై సవిధాన్ పాదయాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మండలంలోని ముంజాలకుంట తండా,దౌలత్ నగర్, ఇస్లావత్ తండా, దౌలత్ నగర్, చెరువుకొమ్ము తండాలలో జై భీమ్, జై బాబు, జై సంవిధాన్ పాదయాా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఎస్టీ సెల్,ఎస్సీ సెల్,బీసి సెల్,మైనార్టీ సెల్, సేవాదళ్, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు జిల్లా పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన బాధిత కుటుంబాన్ని బుధవారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించారు. ఎస్సార్ నగర్ కు చెందిన మహిళా సంఘం నాయకురాలు కొంక కవిత తండ్రి ఇటీవల మరణించగా విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బుధవారం ఎస్ఆర్‌నగర్ చేరుకొని కవిత-వినాకర్ దంపతులను పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ముడుసు నరసింహ, పసులాది మల్లయ్య, ఉప్పునూతల రాజు, ప్రభాకర్, మధు, అంబాల సత్యం, రహేల, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని దేవిలాల్ తండాకు చెందిన గుగులోతు రమేష్ ఇటీవల ప్రమాద వశాత్తూ గాయాలు కాగా హనుమకొండలోని అమృత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్రమంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ హాస్పిటల్ కి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బాధితుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

తక్కలపెల్లి కుటుంబానికి ఎమ్మెల్సీ రమణ పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మేనత్త, వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి నారాయణరావు తల్లి తక్కలపల్లి సుభద్ర దేవి దశదిన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్సీ రమణ ఏనుగల్లులో జరిగిన ఈ కార్యక్ర మానికి హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయనతో పాటు ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్‌రెడ్డి, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

27న అంబరాన్ని తాకనున్న సంబురం

- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పాతికేళ్ళ కిందట ఆవిర్భవించిన గులాబీ జెండా ప్రస్థానం ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న భారీ బహిరంగ సభతో సంబురాలు అంబరాన్ని తాకనున్నట్లు మాజీఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం ఎల్కతుర్తిలో గులాబీ జెండా పార్టీ బీఆర్ఎస్ 25 వసంతాల భారీ బహిరంగ ఏర్పాట్లను పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ పాతికేళ్ల ప్రస్థానంలో పోరాటాలు, తెలంగాణ రాష్ట్రసాధన, అనంతరం అధికారంలోకొచ్చి తొమ్మిదేళ్ళలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో సంక్షేమంలో రికార్డులు సృష్టించామని పేర్కొన్నారు. కరీంనగర్-వరంగల్ ఎన్‌హెచ్ఏ రోడ్, వరంగల్-మెదక్ హైవే రోడ్లను పరిశీలించి చిన్నచిన్న మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు వినోద్‌కుమార్ కోరారు. ఆయన వెంట ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు సతీష్‌కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మహేందర్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, వైస్ ఎంపీపీ నగేష్, తంగడ మహేందర్, గొల్లిమహేందర్, కుమ్మిడి మహేందర్‌రెడ్డి, గోడిశాల శ్రీకాంత్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేలవాలిన మొక్కజొన్న పంటలు



నవతెలంగాణ-దామెర

మండలంలోని గ్రామాలలో సోమ మంగళవారం సాయంత్రం వీచిన గాలులకు మొక్కజొన్న పంటలు నేలవాలాయి ఒగ్లాపూర్, దామెర,సింగరాజు పల్లి, వెంకటాపూర్, లేదల్ల, పసరుగొండ, దమ్మన్నపేట తదితర గ్రామాల్లో 90శాతం పంటలు పూర్తిగా వస్తున్న దశలో గాలులువీయడంతో నేలవాలాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మిషనరీతో పనిచేయడానికి రాదని, కూలీలతో పని చేస్తే ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతాయని కూలీలు సైతం అందుబాటులో లేరని వేసవి కాలం కావడంతో ఎక్కువ సమయం పని చేయరని రైతులు వాపోతున్నారు.

హక్కులు అమలు చేయించుకోవాలి



నవతెలంగాణ-నక్కలగుట్ట

భారత దేశ తొలితరం సామాజిక విప్లవకారులైన మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్. అంబేద్కర్‌ల స్ఫూర్తితో రాజ్యాంగ హక్కులను అమలు చేయించుకోవాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని జయశంకర్ పార్క్‌లో నిర్వహించిన డీబీఎఫ్ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ ఏప్రిల్ నెల మహనీయులు జయంతోత్సవాల మాసమని, జయంతోత్సవాలను వాడవాడలా ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా డిబిఎఫ్ నూతన కమిటి ని ఎన్ను కున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా కొమ్ముల కర్ణాకర్, గౌరవ అధ్యక్షుడిగా పసుల దాస్, ప్రధాన కార్యదర్శిగా మేకల అనిత, ఉపాధ్యక్షురాలిగా బొతు రాధ, కార్యదర్శిగా చుంచునరేష్, గొవిండ్‌అనిత, కోశాధికారిగా దోమ కొమురయ్య, జిల్లా కమిటి సభ్యులుగా గొవింద్ ప్రతాప్,ఎడ్ల కొమల, అడేపు రమ, స్వరూప, బాగాది కుమార్, సదానందం,రాజు,ప్రశాంత్, కిరణ్, కృష్ణ, బిక్షపతి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, డిబిఎఫ్‌రాష్ట్ర నాయకులు బొర్ర సంపూర్ణ, చిలువేరు బిక్షపతి, మదాసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని ఎకరాలకు రైతుభరోసా ఇస్తారు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైతు భరోసాను ఇన్ని ఎగరాలకు ఇస్తారు ఎప్పుడు ఇస్తారని, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి ఉట్కూరిరాములు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు, డిఆర్‌ఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇప్పటి వరకు కూడా కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోతే లింగారెడ్డి, మునిగాల ఐలయ్య, ఇంజాల పోచయ్య ,గడ్డం సుధాకర్, కల్వచర్ల వెంకటేశ్వర్లు, గోపు బుచ్చిరెడ్డి, నేదునూరి సాంబయ్య, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని నారాయణగిరికి చెందిన గొడుగు చిన్న ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఆ గ్రామాభివృద్ధి ప్రదాత వల్లపరెడ్డి రాంరెడ్డి బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను రామన్న యువసేన సభ్యులు 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు, రామన్న యువసేన అధ్యక్షుడు గంటే కష్ణ, రామన్న యువసేన సభ్యులు మజ్జిగ సంపత్, కొలను దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభకు తరలిరావాలి

నవతెలంగాణ-నడికూడ

ఈనెల 27న ఎల్కతుర్తి లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి పిలుపునిచ్చారు. నడికూడ చౌటుపర్తి క్రాస్ దగ్గర లోని మారుతి గార్డెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, నడికూడ మండల అబ్జర్వర్ కోరే రమేష్, సమన్వయ కమిటి సభ్యులు మేడిపల్లి శోభన్, భీముడి నాగిరెడ్డి, మచ్చ రవీందర్, చందా కుమారస్వామి, పోచంపల్లి రఘు, సురాబు శ్రీకాంత్, గుడికందులశివ, దురిషెట్టి వెంకటేష్, దండు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో వ్యవసాయ కూలీ మృతి

నవతెలంగాణ-పరకాల

పరకాల మున్సిపాలిటీలోని సీతారాంపురంకు చెందిన కుసుంబ మోతేరావు (50)రోజువారి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజువారిలాగే మంగళవారం కూలిపనికి వెళ్లి వడదెబ్బతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కుమారుడు, కూతురు ఉన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణమైన ఆరోగ్యం

నవతెలంగాణ-ఆత్మకూరు

చిరు ధాన్యాలతో సంపూర్ణమైన ఆరోగ్యం ఉంటుందని ఐసీడీఎస్ ఆత్మకూరు సెక్టర్ సూపర్ వైజర్ ఉమాదేవి అన్నారు. పోషణ్ పక్వాడ్ లో భాగంగా బుధవారం ఆత్మకూరు అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు, మహిళలకు, చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించి వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు దేవమ్మ, కరుణ, పుష్పనీలా సులోచన, పద్మ, వాణి, శ్రీవిద్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాయంపేట : పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రుపాలను త్రాగించడం వల్ల పిల్లలల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్స్ సునిత పుణ్యవతి అన్నారు బుధవారం మండలంలోని సెక్టార్1లో ప్రగతి సింగారం సెక్టార్ 2 శాయంపేట గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎస్ హెచ్‌ఎం సుష్మ , అంగన్వాడి టీచర్లు పద్మ, శ్రీలతలు పాల్గొన్నారు.

డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా కొమ్ముల కరుణాకర్



నవతెలంగాణ-దామెర

హనుమకొండ జిల్లా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడిగా దామెర మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన కొమ్ముల కరుణాకర్ ఎన్నికయ్యారు. బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో జయశంకర్ పార్కులో డిబిఎఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరుణాకర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నెరవేరుస్తానన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో కమిటీలు వేసి డిబీఎఫ్‌ను బలోపేతం చేస్తానన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకరన్న రాష్ట్ర నేతలు రౌతు రమేష్, చుంచు రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల అక్రమ అరెస్టులను ఖండించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-నయీంనగర్

విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేయాలని, జీవో నెం.21 వెంటనే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ముందు అధ్యాపకుల ధర్నాకు వెళుతున్న అధ్యాపకులను అరెస్టు చేయ డాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యాలయంలో జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1270 మంది ఒప్పంద అధ్యాపకులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, ఈ నెల 4న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 21 వెంటనే రద్దుచేసి అధ్యాపకులకు కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ తన మేనిఫెస్టోలో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు అందరిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఒప్పంద అధ్యాపకులను రెగ్యు లరైజ్ చేయాలని అనేక సార్లు గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విన్నవించిందన్నారు. అధ్యాపకుల అరెస్టును ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఖండించాలని జి.ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య



నవతెలంగాణ-సుబేదారి

వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రజలకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ తరపున జిల్లాలో 21వ తేదీన వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యులు, ఎంఎల్ హెచ్పీలతో జిల్లా స్థాయిలో సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. వైద్యాధికారులు పని చేస్తున్న చోట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆరోగ్యసిబ్బందితో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అయినటువంటి అంగన్వాడీ, సెర్ప్ ఐకేపీ వారితో కూడా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందించే విధంగా చేయడంతోపాటు షెడ్‌నెట్ ద్వారా నీడ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముఖ్యమైన 42 చోట్లలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ ఏడీజి వి.భానుప్రసాద్, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి

- సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సామాజిక న్యాయ సాధన లక్ష్యంగా కార్మికవర్గం ముందుకు సాగాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ మాసంలో సామాజికన్యాయం కోసం పోరాడిన మహనీయుల జయంతులు, వర్ధంతులను మహనీయుల మాసంగా సీఐటీయూ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సామాజికన్యాయ ఉద్యమ నిధిని హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో బుధవారం సేకరించారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా కులవివక్షత ఈ దేశంలో ఉందని శాస్త్ర సాంకేతికరంగాలు అభివృద్ధి చెందినప్పటికీ అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో, పనిప్రదేశాలలో ఉద్యోగులు కార్మికులు, ప్రజలపై వివక్షత కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం, ప్రాంతం, లింగబేధం లాంటి రుగ్మతలు దేశంలోని కార్మిక వర్గాన్ని ఐక్యం కాకుండా చేస్తున్నాయన్నారు.

దోపిడి వర్గాల ప్రయోజ నాల కోసం కార్మిక వర్గాన్ని ఐక్యం కాకుండా దోపిడిదారులు సున్నితమైన అంశాన్ని అడ్డుపెట్టుకుని కుట్ర చేస్తున్నారని తెలిపారు. సామాజిక అణిచివేత వివక్షతకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు. బీజేపీ పాలనలో మైనార్టీల మీద మహిళల మీద యధేచ్ఛగా దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రమేష్ తీవ్రంగా దుయ్యబట్టారు. బీజేపీ అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడకుండా సామాజిక న్యాయాన్ని సాధించలేమని రాగుల రమేష్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మెట్టు రవి, జీఎంహెచ్ యూనియన్ నాయకులు కా యిత కళావతి, ఎలుకటి అనిల్, బి.రాజు, అల్లం వంశీ, శ్రీలత, రజిని, సబీర, రమదేవీ, రాధికలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో వందమందిని భాగస్వాములను చేయాలి

- జిల్లా అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు



నవతెలంగాణ-దామెర

కూలీలకు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందేందుకు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని వందమందికి తక్కువ కాకుండా భాగస్వాములయ్యేలా సిబ్బంది కృషి చేయాలని అదనపు డీఆర్‌డీఓ ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లకు నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తిని పనికి వచ్చేలా గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ కొలతల ప్రకారం నిర్ణయించిన వేతనం రూ.307లు కూలీలకు వచ్చే విధంగా పని ప్రదేశంలో కనీసం ఐదుగంటలు పని చేయించాలన్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో నర్సరీలలో 100 శాతం మొక్కలు బతికేలా వనసేవకులను నర్సరీల్లో ఉదయం, సాయంత్రం నీటిని పట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గుమ్మడికల్పన, ఏపీవో శారద, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పరకాల : పరకాల మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో యంపీడీఓ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనందున జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరూ ఉపాధిహామీ పనికి వచ్చే విధంగా చూడాలని, రూ.307లు వచ్చేలా పని చేయించాలని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. టెక్నికల్ అసిస్టెంట్లు పని ప్రారంభం రోజు వెళ్లి కొలతలు చూపించి చివరి రోజు జరిగిన మొత్తం పనికి సంబంధించిన కొలతలు తీసుకుని అదే రోజు రికార్డు చేసి ఎంసీసీలో అప్పగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఓ ఇందిర, టీఏలు,పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

సూర్జిత్ నగర్ గుడిసెవాసుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కారు ఉపేందర్





నవతెలంగాణ-నక్కలగుట్ట

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆదేశాలతో కాజీపేట మండల కేంద్రంలోని న్యూ శాయంపేట సూర్జిత్ నగర్ గుడిసేవాసుల సమస్యలపై బుధవారం స్థానిక మౌలిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కారు ఉపేందర్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా 500 కుటుంబాలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న సూర్జిత్ నగర్ కాలనీవాసులకు ప్రభుత్వం పట్టాలిచ్చి, పక్కగృహాలు నిర్మించాలన్నారు. 58 జీవో ప్రకారంగా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు కొంతమందికి పట్టాలు ఇచ్చి, మిగతా వారికి ఇవ్వకపోవడం ఏమిటని, కొత్త జీవోలు ఇంప్లిమెంట్ చేయకపోవడం ప్రభుత్వ విధానానికి తగదన్నారు. ఇంటి యజమాని పేరుతో ఇంటి నెంబర్లు కేటాయించిన పన్నులు వసూలు చేయడం ప్రభుత్వం ఆ ఇంటి నెంబర్ పైనే వారికి రేషన్, ఆధార్, ఓటర్ ఐడి, పోస్టల్ అడ్రస్ అన్నీ కలిగి ఉన్నారని వారికి కరెంటు మీటర్లు సౌకర్యం ఉన్నప్పటికీ, అలాగే మున్సిపాలిటీ అక్కడ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రభుత్వ అధికారులు ఈ కాలనీవాసుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ నాయకులు కురుకు రంజిత్, కే.రమేష్, సదానందం, లాసాని గోపాల్, ఇనుముల వనమాల, దావుపాటి వెంకన్న, కన్నూరి శ్రీనివాస్, చేరాలు, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఈసి నాణ్యతండా కాలనీలో ...

ఎన్జీవోస్ కాలనీ : ఆర్ఈసీ నాణ్యతండా కాలనీలోని నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు, పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీ ప్రజా సమస్యల సర్వేలో భాగంగా ఫాతిమా నగర్ లోని నాణ్య తండాలో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా ఆర్ఈసి సెకండ్ గేట్ ఎదురుగా గల ప్రభుత్వ స్థలంలో 150 కుటుంబాలు ఇల్లు కట్టుకొని అసంఘటిత రంగకార్మికులుగా, మహిళలు ఇంటి పని చేసేవారుగా, రోజువారి అడ్డా కూలీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. ఇంటి నెంబర్లు, మున్సిపల్ వాటర్, విద్యుత్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వ అధికారులు, ఇంటి పన్ను ఇంటి యజమాని పేరున కాకుండా హెూల్డర్ అని ఇంటి పన్ను బకాయి నోటీసులు పంపిస్తున్నారని దీనివలన గత 50 ఏళ్లుగా ఆ ఇంటిలో నివసిస్తున్న సొంత ఇంటి వారికి యాజమాన్య హక్కులు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కాలువలు సరిగా లేకపోవడం వలన డ్రైనేజీ వాటర్ సాఫీగా వెళ్లిపోకుండా నిలువ ఉంటుందని దీనివలన దోమలు విపరీతంగా పెరిగి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దోమలు కుట్టడం వలన వ్యాధుల బారిన పడుతున్నారని, డ్రైనేజీ కాలువలు పునర్నిర్మాణం చేసి దోమల భారీ నుండి వారిని రక్షించాలని దోమల మందు పిచికారి చేయాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, కాలనీలో రెండు చేతిపంపులు ఉండగా ఒకటి పాడైపోయిందని దానిని వెంటనే రిపేర్ చేయాలని, గత 50 సంవత్సరాలుగా నివాసముంటున్న కాలనీవాసులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా వారందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా పక్క గృహాలు నిర్మించాలని ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యే అన్ని రకాల పథకాలు వారికి అందించి అభివృద్ధి చేయాలని , లేనిచో కాలనీ సమస్యలపై ఈ ప్రాంతవాసులందరినీ ఐక్యం చేసి దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ సర్వేలో పార్టీ మండల కమిటీ సభ్యులు తొట్టె మల్లేశం, జంపాల రమేష్, కాలనీవాసులు కొల్గూరి కుమార్, ఎడ్ల మెరీల, బానోత్ అజయ్, భూదేవి, విలంబి, లక్ష్మి, బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణానికి స్థలం పరిశీలన



నవతెలంగాణ-నక్కలగుట్ట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలం కోసం హనుమకొండ, కాజీపేట మండలాల పరిధిలోని పలు ప్రభుత్వ భూములను స్థానిక తహసిల్దార్లతో కలిసి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ బుధవారం పరిశీలించారు. హనుమకొండ మండలం పరిధిలోని సర్వే నంబర్ 23, 27లతో పాటు కాజీపేట మండలం న్యూ శాయంపేట పరిధిలోని 23,135,389, 399,579 సర్వే నెంబర్ల లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణానికి 15 ఎకరాల భూమి కావలసి ఉండగా అందుకు సరిపోను అనువైన స్థలం దొరకలేదని అధికారులుతెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంట తహసిల్దారులు శ్రీపాల్ రెడ్డి, బావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నయీంనగర్

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ కోరారు. కాకతీయ యూనివర్సిటీ కళాశాలలో బుధవారం ప్రొఫెసర్ అంజన్‌రావు, విద్యార్థుల చేతుల మీదుగా రాష్ట్రమహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25,26, 27 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచినా కూడా విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటి వరకు రూ.8వేలకోట్ల స్కాలర్షిప్స్ ఫీజు, రీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దెభవనాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక సతమవుతమవుతున్నారని, రాష్ట్రానికి ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణ, ఎజెండాలను ఎంచుకొని విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి జశ్వంత్, జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, సందీప్, రాజ్ కుమార్, అనూష, మౌనిక, ప్రవళిక, హర్ష, సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-ఐనవోలు

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కంకణబద్ధులై పనిచేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకి జన సమీకరణ కోసం బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యకర్తలు అందరు సమిష్టికృషితో పనిచేయాలని మీకోసమే దయన్నకు వర్ధన్నపేట నియోజకవర్గ పూర్తిస్థాయి బాధ్యతలు, ఉమ్మడి వరంగల్ బాధ్యతలు కెసిఆర్ అప్పజేప్పారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఐనవోలు మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తక్కలపెల్లి చందర్‌రావు, మండల కన్వీనర్‌గా తంపుల మోహన్ లను కార్యకర్తల సమావేశంలో దయాకర్ రావు ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఇడ్ల నాగేశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కలపల్లి చందర్‌రావు, మండల ఇన్చార్జి గుజ్జ గోపాలరావు, మండల కన్వీనర్ తంపుల మోహన్, జిల్లా పరిషత్ మాజీ కో-ఆప్షన్ మహమ్మద్ ఉస్మాన్ అలీ, మండల మాజీ ఆప్షన్ సభ్యులు గుంషా అలీ, మాజీ సర్పంచ్‌లు పల్లంకొండ సురేష్, కావటి స్వామి, బరిగెల సదానందం, సొసైటీ డైరెక్టర్లు భూపాల్ రెడ్డి, కుమారస్వామిలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఎల్ఓసీ పంపిణీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ భట్టుపల్లి గ్రామానికి చెందిన జక్కుల చరణ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికి త్సపొందుతున్న విషయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కు టుంబానికి చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుండి రూ.7లక్షల ఎల్ఓసి అందించారు. ఈ సందర్భంగా జక్కుల సదానందం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్టచైర్మన్ పైడిపాల రవిచంద్ర, సీనియర్ నాయకులు బైరి లింగమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, సమ్మెట్ట మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించాలి : దొగ్గెల

నవతెలంగాణ-పరకాల

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ ఎం పార్టీ జిల్లా నాయకులు దొగ్గెల తిరుపతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు సిలిండర్‌పై రూ.200, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని బూటకపు హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం గ్యాస్ పెట్రోల్ ధరలను పెంచడం ప్రజలను వంచించడమేనంటూ ఆందోళన వ్యక్తం చేశారు.చివరకు ఉజ్వల పథకంలోని గ్యాస్ సిలిండర్‌పై కూడా రూ.50 మేర పెంచడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తక్షణమే గ్యాస్ సిలిండర్ ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు విరాళం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ పిఎసిఎస్ చైర్మన్, ఏరుకొండ రవీందర్ గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అంబేద్కర్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం మండల కేంద్రంలో ప్రతిష్టించడం చాలా మంచి నిర్ణయమని, వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు బరుపట్ల కిరీటి, నత్తి చందర్, మందరవి, సంగే మహేందర్, నత్తి కరుణాకర్, జన్నారపు కరుణాకర్,నాగలి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు నిందితులకు రిమాండ్

నవతెలంగాణ-ఆత్మకూరు

కోర్టుకు ఆదేశాలు బేఖాతరు చేసిన ఇద్దరు నిందితులకు పరకాల మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు. స్థానిక సీఐ ఆర్ సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన బరుపట్ల శ్రవణ్, మస్కా నితిన్ వారు 2023 సంవత్సరం లో గొడవపడిన కేసులో అప్పటి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో నిందితులు ఇద్దరు కోర్టుకు హాజరు కాకపోవడంతో నాన్ బాయిలబుల్ వారెంట్ ఇవ్వగా అరెస్ట్ చేసిన ఆత్మకూర్ పోలీసులు బుధవారం కోర్టులో ప్రవేశపెట్టారు. దీంతో మెజిస్ట్రేట్ వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.



అంబేద్కర్ ఆశయ సాధనకు పాటు పడాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 29 వార్డులు రామ్ నగర్, సుభాష్ కాలనీలల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్, భారత రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేసి, రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. పాదయాత్ర సాగుతున్న క్రమంలో పలువురు కాలనీ వాసులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పిసిసి సభ్యులు చల్లూరి మధు, నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, పొన్నగంటి శ్రీనివాస్, పృథ్వీరాజ్, కడారి మాలతి, శ్యామ్, పాల్గుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలి

నవతెలంగాణ-చిట్యాల



విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండలంలోని తిరుమలాపురం గ్రామంలో ఉపాధ్యాయులు బుధవారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. గ్రామంలో అన్ని వసతులు సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి అధిక ఫీజులతో ఆర్థిక ఇబ్బందులు పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ, శృతి, ప్రకృతి రిషిదర్, అగ్ని, రనీష్, రితిక, శాలిని, ఆద్య, విద్యార్థులు, వర్తమాన గేయ రచయిత దాసారపు నరేష్ కొర్రి సాంబశివరావు , తదితరులు పాల్గొన్నారు.

'సిలిండర్' అదనపు భారం నెలకు రూ.60వేలపైనే !

నవతెలంగాణ-మల్హర్‌రావు

వంట గ్యాస్ వినియోగదారులపై బండ బాదుడు మొదలైంది. ఎల్పీజీ సిలిండర్ ధర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్పీజీ ధర పెరగడం ఇతర కారణాలతో ఒక్కో సిలిండర్‌పై రూ.50వరకు పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.876.50 నుంచి రూ.926 పెరిగింది. ఈ పెంపు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన ఉజ్వల్ లబ్దిదారులకు సైతం వర్తించనుంది. మండలంలో ఏజెన్సీ ద్వారా ప్రతి నెలా 1200 సిలిండర్లు రిఫిల్ అవతుండగా.. ఈ లెక్కన వినియోగదారులపై రూ.60 వేల అదనపు భారం పడనుంది. జిల్లాలో మొత్తం 8,341 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఒక్కో కుటుంబం సంవత్సరానికి సుమారు 6 సిలిండర్లు వినియో గిస్తుంటారు. పెరిగిన ధరతో రూ.4.17.050 లక్షలు, సరాసరి ప్రతి నెలా 1200 సిలిండర్లు సరఫరా అవుతున్నట్లు సమాచారం. ఈ లెక్కన మండల వ్యాప్తంగా వినియోగదారులపై రూ.60వేలు అదనపు భారం పడనుంది.

మల్హర్‌రావు మండలంలో 8,341 గ్యాస్ కనెక్షన్లు

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలతో జిల్లాలోని పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడనుంది. చాలాకాలంగా వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం, కంపెనీలు పెంచలేదు. వాణిజ్య గ్యాస్ ధరలను మాత్రం పెంచుతూ తగ్గిస్తూ వస్తోంది. ఇప్పటికే రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు తాజాగా గ్యాస్ సిలిండర్ల ధరల పెంపుతో మరింత భారం పడనుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తుండగా ప్రస్తుతం పెరిగిన ధరలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందా.. లేదంటే వినియోగదారులే చెల్లించాలన్న అంశంపై స్పష్టత రవాల్సివుంది.



పేద ప్రజలపై మోడీ మరో భారం

గ్యాస్ బండపై మరో రూ.50 పెంచి మోడీ సర్కారు దేశ ప్రజలపై మరో భారం మోపింది. 2014 బీజేపీ అధి కారంలోకి వచ్చే నాటికి గ్యాస్ బండ ధర రూ.410 మాత్ర మే ఉంది. గడిచిన పది సంవత్సరాలుగా ధరలు పెంచు తూనే ఉంది. రామరాజ్యం తీసుకొస్తామని చెప్పే ప్రధాని మోడీ ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తోంది. అలాంటి రామరాజ్యం దేశ ప్రజలకు అవసరం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500కే అర్హులైన వారందరికీ సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పినా అమలులో నిర్లక్ష్యం ఉంది. అర్హుల ఖాతాల్లో సబ్సిడీ పడడం లేదు. సమస్యని పరిష్క రించాలి. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గించాలి.



- పోలం రాజేందర్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి







నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. బుధవారం ఐడిఓసి కా ర్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న జాబ్ మేళాలో 10వేలమంది నిరు ద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన అవగా హన కల్పించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఈ జాబ్ మేళాకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరవుతారని తెలిపారు. క్యూఆర్ కోడ్ లో దరఖాస్తు ఉంటుందని విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని 26వ తేదీన నిర్వ హించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెపారు. 10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశమని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాభితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు క షి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.

అనంతరం జిల్లాఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండాఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- **లక్నవరం ఆయకట్టు రైతుల రాస్తారోకో**

నవతెలంగాణ-గోవిందరావుపేట



వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో లక్నవరం చెరువు ఆయకట్టు రైతులు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈనెల 7వ తేదీన వడగండ్ల వానకు లక్నవరం చెరువు కింద 6000 ఎకరాలకు పైగా పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. వందలాది ఎకరాల మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో పంట దెబ్బతింటే ఎక్కడ కూడా సర్వే చేసి నష్టపరిహారం అందించలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా పెద్ద ఎత్తున వడగండ్లు పడి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వాపోయారు. వెంటనే ఎకరాకు రూ. 50,000 నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఏజెన్సీలో అనేకమంది పేద రైతులకు పట్టాలు లేవని కౌలు రైతులు కూడా పూర్తిగా నష్టపోయారని, సర్వేలో కాస్తులో ఉన్న రైతులకు మాత్రమే నష్టపరిహారం అందించాలని, ఇందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల కింద వందలాది ఇండ్ల రేకులు లేచిపోయి పూర్తిగా దెబ్బ తింటే తెల్లారి వాన పడి అయోమయం పరిస్థితిలో ఇల్లు కూలిపోయిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వారికి తక్షణ సాయం కూడా అందలేదని తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు రూ.5లక్షల సహాయం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు పారదర్శకంగా సర్వే చేయాలని కోరారు. రాస్తారోకో చేస్తున్న సమయంలో స్తానిక ఎస్ఐ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరిస్తామని తహసీల్దార్ సృజన్‌కుమార్‌కు దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. కొద్దిసేపు రైతులకు ఎస్ఐకి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం రైతులు ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు భూక్య దేవా నాయక్, మాజీ సర్పంచ్ లాకావత్ నరసింహా నాయక్, గూడూరు శ్రీనివాసరావు ,రావి నాగర్జున, తుంగపాటి మధు, సమ్మిరెడ్డి, మల్లారెడ్డి, సామ చిట్టిబాబు తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు గుండు రామస్వామి, తీగల ఆదిరెడ్డి, సోమ మల్లారెడ్డి, అజ్మీర సురేష్, భూక్య మంగ్య నాయక్, రెండేళ్ల మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- **రైతు సంఘం**

జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి

నవ తెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, పం టలకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి మామిడాల సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్ట ర్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ల పట్ల అనుసరిస్తున్న తీరుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. పంటకు గిట్టుబాటు ధర, రైతు రుణమాఫీ, రైతుబంధు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి రైతుల సంక్షేమం కోసం పాటుపడకుండా నిత్యవసర ధరలు పెంచడం సరికాదన్నారు. రైతుల స మస్యలను



పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు గుంటి చంద్రమౌళి, పెంట రవి, రాజయ్య,రాజేందర్, నబి, కుడుదుల వెంకటేష్, జోసఫ్, ముత్తయ్య, అఫ్జల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పరికరాలు ఎంతగానో ఉపయోగ పడతాయి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

నవతెలంగాణ-భూపాలపల్లి






మారుమూల ప్రాంతాల్లో అంగన్‌వాడీ సిబ్బంది సేవలకు, రైతులకు ఉప యోగపడే డ్రోన్లు, వైద్య సేవల పరికరాలు జిల్లా ప్రజలకు ఎంతగానో ఉప యోగపడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఈసీఐఎల్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు నుండి 20 ఎలక్ట్రానిక్ స్కూటీలు, 12 డ్రోన్ల పంపిణీ చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్ వాడి సూపర్‌వైజర్లు మారుమూల గ్రామాల్లో సేవలు అందించడానికి, వ్యవసా యంలో డ్రోన్లు వినియోగం, వైద్య సేవలు సిటీ స్కాన్, ఇతర పరికరాలు ఈసి ఐఎల్ సిఎస్ఆర్ నిధులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారుమూలు ప్రాంతాలకు అంగన్‌వాడీ సూపర్ వైజర్లు వెళ్ళడానికి రవాణా సౌకర్యాలు లేవని ఎలక్ట్రానిక్ స్కూటీలు కుగ్రామానికి సైతం సులువుగా వెళ్ళడానికి ఉపయోగ ప డతాయని తెలిపారు. ఈ రోజుల్లో వ్యవసాయ పనులకు కూలీలు కొరత ఉం దని, ఈ ఆధునిక సాంకేతికత డ్రోన్లు వినియోగం రైతులకు చాలా ఉపయోగ మని అన్నారు. రసాయన మందులు పిచికారీ సమయంలో ప్రజలు ప్రాణాలకు అపాయం ఏర్పడుతుందని, డ్రోన్లు వినియోగం ద్వారా ప్రాణాలకు ఎలాంటి అపాయం ఏర్పడదని, సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలకు సిటీ స్కాన్ ఇతర పరికరాలు ఇవ్వ నున్నారని తెలిపారు. రానున్న నెల రోజుల్లో వైద్య పరికరాలు ఏర్పాటు జరుగు తుందిని తెలిపారు. ఈసిఐఎల్ సిఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ ఎల క్ట్రానిక్ స్కూటీలు, డ్రోన్లు, వైద్య పరికరాలు మొత్తం 4 కోట్ల సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. స్కూటీలు, డ్రోన్లు వినియోగం వల్ల అంగన్వాడీ సేవలకు, రైతులకు ఉపయోగకరమని అన్నారు. ఈ సమావేశంలో అదనపు క లెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, సీపీఓ బాబురావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆసుపత్రి పర్య వేక్షకులు డా నవీన్ కుమార్, ఈసిఐఎల్ హెచ్ఆర్ ఈడీ మురళీధర్, సీఎంఓ వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో బుధవారం సాయంత్రం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబె ట్టుకున్నదని అన్నారు. నిరుపేదల కోసం సన్నబియాన్నే పంపిణీ చేయడం జరి గిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్లగట్టయ్య మాజీ ఉపసర్పంచ్ బొగ్గుల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు అట్టెం రాజు ఎం రమేష్, డీలర్ కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులుగా చక్రవర్తుల వేణుగోపాలచారి

ప్రధాన కార్యదర్శిగా రంగోజు బిక్షపతి

నవతెలంగాణ- ములుగు



బార్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులుగా చక్రవర్తుల వేణుగోపాల చారి, ప్రధాన కార్యదర్శిగా రంగోజు బిక్షపతితోపాటు కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలో ఉపాధ్యక్షులుగా మేకల మహేందర్, కోశాధికారిగా బానోత్ స్వామిదాస్, సంయుక్త కార్యదర్శిగా ఓరుగంటి రాజేందర్, క్రీడా సాంస తిక కార్యదర్శిగా రాచర్ల రాజ్ కుమార్, ఈసి మెంబర్లుగా మేకల అశోక్, రంగోజు సూర్యంను ఎన్నుకున్నారు. దామల్ల సుధాకర్, మంద విజయ్ కుమార్ ఎన్నికల అధికారులుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు. కాగా బార్ అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్షప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీకి ప్రస్తుత బార్ అసోసి యేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మశ్రగాని వినయ్ కుమార్, కన్నోజు సునిల్ కుమార్‌తో పాటు బార్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

భూబాధిత రైతులతో గ్రామసభ

నవతెలంగాణ-మహదేవపూర్



కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా కాలువల తవ్వకాలలో భూమి కోల్పో తున్న భూబాధితులతో మహదేవపూర్ గ్రామపంచాయతీలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, డిప్యూటీ త హసీల్దార్ షఫీ అహ్మద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్య ప్రకాష్, ఇతర ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎంపీఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కల్పన, రైతులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారమే లక్ష్యం

- **బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి**

నవతెలంగాణ-గణపురం



బహుజన రాజ్యాధికారమే బహుజన సమాజ్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఏకమై బహుజన రాజ్యాధికారానికి అడుగులు వేసి, అగ్రవరా?ల పార్టీలు చేస్తున్న రాజకీయ కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. సమాజంలో గౌరవం, సమానత్వం పొందాలంటే రాజ్యాధికారమే మార్గమని అన్నారు. అనంతరం జిల్లా ఇంచార్జీ వేల్పుగొండ మహేందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా మురారి సదానందం, నియోజకవర్గ కోశాధికారిగా జీడి సునీల్, గణపురం మండల అధ్యక్షునిగా ఈర్ల చిన్నా, మండల ప్రధాన కార్యదర్శిగా జీడి రాజేందర్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన బైక్

- **కారోబార్ మృతి**

నవతెలంగాణ-చిట్యాల



ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి చెట్టును బైక్ ఢీకొట్టిన ఘటనలో కారోబార్ మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని చిట్యాల గ్రామ శివారు గ్యాస్ గోదాం మూల మలుపు వద్ద మంగళ వారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చిట్యాల మండలం నావాబుపేట గ్రామానికి చెందిన జిల్లెల్ల కుమార్ కైలాపూర్ గ్రామ పంచాయతీ కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. 100 రోజుల పని నిమిత్తం శాంతినగర్‌లో జరుగుతున్న పని ప్రదేశానికి వెళ్లి వివరాలు తీసుకొని చిట్యాల లోని ఎంపీడీవో కార్యాలయంలో రిపోర్ట్ అందజేశారు. చిట్యాలలో పనులు చూసుకొని రాత్రి తన బైక్‌పై నవాబుపేటకు వెళ్తుండగా మార్గ మధ్యలో సివిల్ సప్లై గోదాం మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి ఎదురుగా ఉన్న తాటి చెట్టుకు గుద్దుకొని తలకు బల మైన గాయాలై అక్కడిక్కడే మృతి చెందారు. బుధవారం ఉదయం బుర్ర రఘు తాడి చెట్టు ఎక్కడానికి వెళ్లి చూసి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. మృతుడి భార్య జిల్లెల్ల కృప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు. కారోబార్ మృతి తో నవాబుపేట, కైలాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి.

బెగళూరు పాఠశాలను హెచ్‌ఎం సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో మండలంలోని బెగుళూరు సూరారం పాఠశాలను కాంప్లెక్స్ హెచ్‌ఎం పురుషోత్తం రెడ్డి బుధ వారం సందర్శించారు. బడిబాట కార్యక్రమం విజయవంతం చేసేందుకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులతో చర్చించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏపీఎం అప్పారావు

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించే కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకెపి ఏపీఎం కాల్వ అప్పారావు అన్నారు. బుధవారం మండలంలోని వాడగూడెం, పూరేడుపల్లి, మల్లూరు, తొండ్యాల, లక్ష్మీపురం కోమటిపల్లి గ్రామాలలో సెర్ప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయా గ్రామాల గ్రామైక్య సంఘాలకు అప్పగించిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని కోరారు. ప్రస్తుతం సన్నరకం వడ్లకు రూ.2320, దొడ్డు రకం వడ్లను రూ.2300 మద్దతు ధర లభిస్తుందని వెల్లడించాడు. దళారులను, ప్రైవేటు వ్యాపారస్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు మల్లీశ్వరి, జనార్ధన్, శ్రీను, గ్రామైక్య సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారం(రెడ్డిగూడెం)లో చర్చిలో బుధవారం పాస్టర్స్ ఫెలోషిప్ జనరల్ బాడీ మీటింగ్ ఘనంగా జరిగింది. అనంతరం నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫెలోషిప్ ప్రెసిడెంట్‌గా పాస్టర్ కిషోర్, వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ యోసేపు గారు, జనరల్ సెక్రెటరీ పాస్టర్ వై సతీష్, ట్రెజరర్‌గా పాస్టర్ సత్యానంద, జాయింట్ సెక్రటరీగా పాస్టర్ జె రవీందర్, చీఫ్ అడ్వైజర్‌గా పాస్టర్ కృపావరం, యేసు రత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన పెం పొందించే విధంగా చర్చిల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
గురువారం | ఏప్రిల్ 10, 2025 | www.navatelangana.com

ప్రభుత్వ భూములను కాపాడాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

సర్వే నెంబర్ 223లో గల ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ శంకరయ్యకు సర్వే నెంబర్ 223 ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి, పట్టా చేసుకోవాలని చూస్తున్నారని ఉన్నారు. కొందరి అధికారుల వల్ల ప్రైవేట్ వ్యక్తులు వారి అండదండలతో పట్టా చేసుకోవాలని చూస్తున్నారు. అలాంటి అధికారులపై వెంటనే చర్య తీసుకోవాలని ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సర్వే నెం.223 ప్రభుత్వ భూమి గుర్తించి హద్దులు నాటి ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టాలని కోరారు. మీరు చర్యలు తీసుకొని పక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చూసి పేద ప్రజలకు పంచుతాము హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, యాతం సమ్మయ్య, నక్క యాకయ్య, సాకి నర్సింగ్ ,బంగారు చిరంజీవి, కుమార్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా పొదల లవకుమార్, దాసగాని సుమ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ





ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పొదల లవకుమార్ దాస గాని సుమలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాలుగవ మహాసభ రెండవరోజు బుధవారం ముగింపు సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి జిల్లా కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన పొదల లవ కుమార్, కార్యదర్శిగా దాసగాని సుమలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారంలో ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. స్వాతంత్య్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే ఆశయాల సాధన లో ముందుకు సాగుతామన్నారు. అదేవిధంగా ఈ మహాసభల సందర్భంగా భవిష్యత్తు కర్తవ్యాలపై తీర్మానం పలుతీర్మానాలను చేశారు. తీర్మానాలలో భాగంగా మొదటిగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యారంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి అన్నారు. ప్రవేట్ విద్యా సంస్థలలో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టాలి, ప్రభుత్వ విద్య సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలాలూ ఏర్పాటు, జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండలానికి పర్మినెంట్ ఎంఈఓ పోస్టులను నియమించాలి, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి, బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి చేయాలన్నారు.

ఈ తీర్మానాలతో కూడిన భవిష్యత్తు ఉద్యమాలకు 15 మంది సభ్యులతో జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

ప్రతీరోజు రేషన్ షాపును తెరిచి ఉంచాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



రేషన్ షాపు ప్రతిరోజు తెరిచి, లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందించాలని జనగామ డిసిఎస్ఓ సరస్వతి రేషన్ డీలర్లకు సూచించారు.ప్రభుత్వం నుంచి సరఫరా చేసే సన్న బియ్యాన్ని నిర్దేశించిన సమయాల్లో లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. బుధవారం మండలంలోని కళ్లెం, నాగరం తదితర పలు గ్రామాల్లోని రేషన్ దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసిఎస్ఓ మాట్లాడుతూ రేషన్ షాపును ప్రతిరోజు తెరిచి ఉంచాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సరఫరా చేసే సన్న బియాన్ని సకాలంలో పంపిణీ చేయాలన్నారు. రేషన్‌షాప్‌లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపు ల ద్వారా నిరుపేదలకు సన్న బియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. అనంతరం లబ్ధిదారులతో డిసిఎస్ఓ గతంలో దొడ్డు బియ్యాన్ని ఏం చేసే వారిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడు కూడా సన్న బియాన్ని ఇతరులకు విక్రయిస్తారా.? అని అడగగా సన్న బియ్యం కాబట్టి వండుకుని తింటామని ఆమెకు లబ్ధిదారులు తెలి పారు. డిసిఎస్ఓ వెంట సివిల్ సప్లై డిటీసి ఎస్.శ్రీనివాస్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి, పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్ కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి ల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని గూడూరు లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లి దేవేందర్‌తో కలిసి హరీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సైనికుని వలె పని చయాలని పిలుపునిచ్చారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రధాన భూమిక పోషించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులకే ప్రాధాన్యత ఉంటుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే కృషి చేస్తుంటే జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు చేస్తున్నారని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడూరి మురళీధర్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, గూడూరు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బెల్లి రాజు, గుగ్గిళ్ళ కళ్యాణ్, మునిగే నరేష్, కాసోజు చారి, ప్రేమ్, అశోక్, ముత్యాల రాజు, తోడుసు అజయ్, చెరిపెల్లి రాహుల్, గుండె పరుశరాములు, బెల్లి రవి, బెల్లి సాంబరాజు, మునిగే అనిల్, వల్లాల శ్రీను, చిక్కుడు శ్రీకాంత్, బెల్లి సంపత్, చిక్కుడు రాము, జిట్టబోయిన రాకేష్ , పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వైద్య పరీక్షలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రపంచ ఆరోగ్య దినం పురస్కరించుకుని బుధవారం ఓబుల్ కేశవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, జనగామ సంయుక్తంగా కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంలో వైద్య, కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కార్యదర్శి జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సి.విక్రమ్ ప్రారంభిస్తూ వృద్ధులకు ఈ వయసులో తరచూ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటన్నిటికి భయపడకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ కావూరి మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ వృద్ధాప్యంలో కంటిచూపు మందగిస్తుందని, బిపి, షుగర్, కీళ్ళ సమస్యలు, కాటరాక్ట్ వంటి సమస్యలు వస్తాయని శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు ప్రభుత్వ సహాయంతో తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే దగ్గర లో ఉన్న ఓబుల్ కేశవాపూర్ పీహెచ్‌సీని సంప్రదించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ గౌడ్, వృద్ధాశ్రమం ఇంచార్జ్ డి.లక్ష్మణ్, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, వైద్యాధికారి డాక్టర్ వి.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ బి.శ్రీతేజ, డాక్టర్ మౌనిక, అప్తాల్మిక్ ఆఫీసర్, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

బాల్య మిత్రుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల కేంద్రానికి చెందిన ఏదునూరి రమేష్ సుదీర్ఘ కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బుధవారం 1996-97బాల్యమిత్రులు రమేష్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు దయ్యాల సత్యనారాయణ, అరే శ్రీనివాస్, సోమస్వామి, ఏదునూరి అబ్బయ్య బుర్రెడ్డి స్వప్న, ఆకుల జ్యోతిలక్ష్మి, పెంతల మంజుల, పులకరం కృష్ణ, జాగిలాపురం సత్యనారాయణ (పెద్ద), ఏదునూరి సత్యనారాయణ ఆటో, గంగాధరి రామ్ భూపతి మహేశ్వరం యాదగిరి, ఎడ్ల వెంకటేశంలు కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం రూ.13 వేలు అందించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ప్రతినిధి ఏదునూరు వీరన్న, దేవరకొండ వీరస్వామి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

మండల కేంద్రానికి చెందిన ఎముల ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మతిచెందారు. బుధవారం వారి కుటుంబానికి యువసేన యూత్ తరపున రూ.2500లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో యువసే న యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరందేలా చర్యలు తీసుకోవాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఘన్‌పూర్ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ లావణ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదుల ఎత్తిపోతల పథకం కింద భూసేకరణ ప్రక్రియ, పెండింగ్ పనుల పురోగతి, సాగునీటి సరఫరాపై నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించి, సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారానే ఘనపూర్ నియోజకవర్గంలోని ఏడుమండలాలకు సాగుకు నీరు అందుతోందని, యుద్ధప్రాతిపదికన దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. ప్రతి నెల సమీక్షిస్తూ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. మల్లన్నగండి లిఫ్ట్ -1, లిఫ్ట్-2 పనులను జులైలోగా పూర్తిచేసి, సాగునీరందించాలన్నారు. డిసెంబర్ లోపు అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువ పనులు పూర్తి కావాలన్నారు.

ఆర్ఎస్ ఘనపూర్ నుంచి నవాబ్ పేట ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. అన్ని డిస్ట్రిబ్యూటరీస్ లలో, మైనర్ కెనాల్స్ లలో గుర్రపుడెక్క, చెత్త చెదారాలను తొలగించాలని, కెనాల్‌లను బలపర్చాలని, రెగ్యులేటర్స్, షెటర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతం తీవ్రమైన కరువు ప్రాంతమని, దేవాదుల ప్రాజెక్టు చేపట్టిన తర్వాతనే సాగుకు, తాగు నీటికి ఇబ్బందులు లేవని వెల్లడించారు. దేవాదులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పెండింగ్ పనులన్నీ వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. నీటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎస్డీసీలు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, నీటి పారుదల శాఖ ఎస్ఈలు, ఈఈలు, డీఈలు, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ ఏజెన్సీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన ప్రతీగింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

రబీసీజన్‌లో రైతులు వరి సాగు ద్వారా పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మండల సమైఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తాను ఆరుగాలం కష్టపడి పండించిన వారిని దళారు దారులకు అమ్ముకొని మోసపోవద్దని సంకల్పంతో ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు తమ పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటితో పాటు నీడ సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సయి అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనగామ కలెక్టరేట్ : మండలంలోని ఎర్రకుంట తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత పాటిస్తూ ఆరబెట్టుకొని తీసుకొచ్చి విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. అదేవిధంగా దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బానోత్ బన్సీనాయక్, గ్రామపార్టీ అధ్యక్షులు శ్రీకాంత్,నాయకులు నీల రజనీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-జనగామ

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి అని సీపీఐ(ఎం)శాఖ కార్యదర్శి ధరావత్ మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని బాణాపురం ఐదవ వార్డులో సీపీఐ(ఎం) వార్డు శాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఖరి వలన నిత్యవసర సరుకులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ఇదే కాకుండా పేద, మధ్యతరగతి ప్రజలపై భారంపడే విధంగా వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం సరైందికాదని వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి భూనాద్రి వెంకటేష్,రజియా బేగం, మాచర్ల కుమారి, అర్చన, ఇంజ అన్నపూర్ణ, గుగ్గిళ్ళ పద్మ ఆంజనేయులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ్‌పల్లిలో...





పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం. మహేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరస నగా, పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లాలోని రఘునాథ్‌పల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ గ్యాస్ ధర పెంచడం వలన నిత్యవసర సరుకుల ధర లు అన్ని పెరుగుతాయన్నారు. రవాణా చార్జీలు పెంచంతో సాధారణ ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని మోడీతీరుతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాలు పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, పొదల నాగరాజు, మైలారం వెంకటేశ్వర్లు, పొదల లవ కుమార్, కడారి ఆంజనేయులు, కుమార్, కుంట్ల దాసు, రాములు, వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండానే... పట్టా భూముల్లో 'రోడ్డు' పనులు

- ఇష్టారీతిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులు
- ఎకరానికి పైగా భూములు కోల్పోతున్నాం
- న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర గ్రామంలో నామోజు లక్ష్మీనారాయణ తండ్రి వీరయ్య, పైండ్ల భారతమ్మ భర్త తిరుపతిరెడ్డిలకు చెందిన పట్టా భూమి సర్వే నెంబర్ 275,276,299లో ఉపాధిహామీ గ్రామస్థాయి అధికారులు కూలీలతో రోడ్డు (బాటనిర్మాణ) పనులు చేపట్టారని, దీంతో తాము ఎకరానికి పైగా భూమి కోల్పోతున్నామని, తమకు న్యాయం చేయాలని బాధితులు నామోజు లక్ష్మీనారాయణ, నామోజు శ్రీనివాసాచారి, పైండ్ల భారతమ్మ ఉన్నతాధికారులను వేడుకున్నారు. ఇదే విషయమై వారు నవతెలంగాణతో మాట్లాడారు. లక్ష్మి నారాయణ భూమి ఎకరం20 గుంటల వరకు పోతోందని, భారతమ్మది ఎకరంపైగా భూమి పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ నక్షలో తమ భూముల నుండి ఎటువంటి రోడ్డు లేదన్నారు. తమ అనుమతి లేకుండా పీచర గ్రామస్థాయి గ్రామీణ ఉపాధి హామీ అధికారులు తమ భూముల తర్వాత ఉన్నకొంత మంది రైతులకు మేలు చేయాలని కుటిల బుద్ధితో కొంతమంది గ్రామస్తులతో కలిసి తమ అనుమతి గానీ, రెవెన్యూ అధికారుల అనుమతిగానీ లేకుండా తమకు సమాచారం ఇవ్వకుండా రోడ్డు పనులు చేపట్టారని ఆరోపించారు. తమ భూమి ఉన్నచోట రోడ్డు వెడల్పు పెంచుతూ అదికారులకు అనుకూలంగా ఉన్నవారి దగ్గర వెడల్పు తగ్గించి ఇష్టారీతిన రోడ్డు పనులు చేపించారని ఆరోపించారు. తమకు భూనష్టం జరుగుతుందని, పనులు ఆపాలని కోరితే కొంతమంది తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. వారి వల్ల మాకు ప్రాణ భయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లే బాట కోసం పట్టా భూములున్న వారిని ఒప్పించి కొనుగోలు చేసి బాట తీసుకోవాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. కానీ, వీటన్నింటినీ స్వయంగా అధికారులే పాటించకపోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా అక్రమంగా రోడ్డు విస్తరణ పనులు చేయడం మానుకోవాలన్నారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఈవిషయమై మండలస్థాయి అధికారులు, జిల్లా అధికారులు చొరవ తీసుకొని తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

11న దిశ సమావేశం

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 11న కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సహకార మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశమును వరంగల్ పార్లమెంట్ సభ్యుల ఆమోదంతో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత బుధవారం తెలిపారు. సంబంధిత గౌరవ ప్రజాప్రతినిధులు సంబంధిత జిల్లా అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీకి రంగంసిద్ధం

- అదే బాటలో మండల అధికారులు
- ప్రజా ప్రభుత్వం పాలనలో అధికారుల ప్రక్షాళన

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తుండడంతో పాలకుర్తి నియోజకవర్గంలో అన్నిశాఖల అధికారులను ప్రక్షాళన చేసేందుకు శ్రీకారం చుట్టారని సమాచారం. నియోజకవర్గంలోని 188 గ్రా మపంచాయతీలు ఉండగా ఇంచార్జీ పంచాయతీకార్యదర్శులతో కలిపి 160మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేసినందుకు రంగం సిద్ధమైంది. పంచాయతీ కార్యదర్శులతో పాటు నియోజకవర్గంలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధశాఖల అధికారులను బదిలీ చేయాలన్న యోచనలో అధిష్టానం ఉన్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులు అనుకూలంగా ఉన్నారని ప్రజాపాలనలో పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేసేందుకు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు బదిలీలకు సమాయత్తం అయ్యారని సమాచారం. పంచాయతీ కార్యదర్శులతో పాటు మండల స్థాయి అధికారుల బదిలీ జాబితాను జిల్లా కలెక్టర్లకు అందజేశారని తెలిసింది. నియోజకవర్గంలో పంచాయతీ కార్యదర్శులతో పాటు పలువురు మండలస్థాయి అధికారులపై ఆరోపణలు ఉండటంతో బదిలీలు తప్పవని సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మండలస్థాయి అధికారులు నియోజకవర్గంతో పాటు జిల్లాలో పోస్టింగ్ ఇవ్వకుండా వేరే జిల్లాలకు బదిలీ చేసేందుకు సమాలోచనలు చేస్తున్నారని తెలిసింది. పంచాయతీ కార్యదర్శులకు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మండలాల్లోనే ఇతర గ్రామాలకు బదిలీ చేస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుతం పనిచేస్తున్న మండలాల్లోనే ఏదో ఒక గ్రామంలో విధులు నిర్వహించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.

పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్న మండలంలో ఎవరు పని చేస్తారో, ఎవరు ఇతర మండలాలకు వెళ్ళుతారో వేచి చూడాలి.

గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ సౌకర్యాన్ని కల్పించాలి

- రూ.1.5 కోట్లతో బస్టాండు అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్టీసీ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉండే విధంగా గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ డి.విజయభానుతో పాటు ఆర్టీసీ అధికారులతో ఆర్టీసీ సేవలపై ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఈ అవకాశానికి నోచుకోవడం లేదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ సేవలు అందాలని, ప్రణాళికను సిద్ధం చేసి గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్ల సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ సేవలను గ్రామీణ ప్రాంతాల్లోకి విస్తరించే విధంగా ప్రణాళికను రూపొందించాలన్నారు. పాలకుర్తి బస్ స్టేషన్ నిరుపయోగంగా ఉం డడంతో ప్రయాణికులందరూ పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో బస్సుల కోసం ఎదురు చూసేవారని ఆర్టీసీ అధికారులకు వివరించారు.

ప్రయాణికుల రద్దీ రాజీవ్ చౌరస్తాలో ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలు జరిగేవన్నారు. ప్రమాదాలను నివారించాలని సంకల్పంతో బస్టాండ్ ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రయాణికులతో పాటు ఆర్టీసీ బస్సులన్నీ బస్టాండ్ కి వెళ్ళుతున్నాయని అన్నారు. బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. బస్టాండు అభివద్ధితోపాటు బస్టాండ్లో సిసి రోడ్డు నిర్మాణం, ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణం, త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరు మోటారు కోసం కోటి యాభై లక్షలతో ప్రణాళికను రూపొందించామని తెలిపారు. విడతలవారీగా బస్టాండ్‌ను అన్నిహంగులతో అభివృద్ధి చేస్తామని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ సేవలను విస్తరింప చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఆర్టీసీ అధికారులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమావేశంలో వరంగల్ వన్ డిపో డిఎం పి హర్షిత, ఆర్టీసీ సీఐ సిహెచ్ సంతోష్ కుమార్, పాలకుర్తి కంట్రోలర్ జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతా

- అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం లోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీ అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా అభివద్ధి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ పి.శాంతకుమార్‌తోపాటు అధికారులతో తొర్రూర్ మున్సిపాలిటీ అభివద్ధి పై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ అభివద్ధి చేయడమే లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీ అభివద్ధి కోసం పది కోట్ల 50 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. తొర్రూరులో ఆడిటోరియం నిర్మాణానికి మూడు కోట్ల యాభై లక్షలు, మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి మూడు కోట్ల 50 లక్షలు, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి మూడు లక్షల 50 కోట్ల నిధులను మంజూరు చేశామని తెలిపారు. ట్యాంక్‌బండ్ నిర్మాణ పనుల్లో వేగంపెంచాలని అధికారులను ఆదేశించారు. ఆడిటోరియం ఏర్పాటుతోపాటు మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించాలని, స్థల సేకరణ కోసం రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. స్థలాలను వెంటనే గుర్తించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తొర్రూరు పట్టణంలో ఆడిటోరియాన్ని ఏర్పాటు చేయాలన్నదే తొర్రూరు ప్రజల చిరకాల కోరిక అని తెలిపారు. తొర్రూరులో ఆడిటోరియాన్ని ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా పనుల పురోగతిలో నిర్లక్ష్యం చేయరాదని, యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని సూచించారు. తొర్రూరు మున్సిపాలిటీని అభివద్ధి చేసి రాష్ట్రానికే ఆదర్శవంతమైన మునిసిపాలిటీగా తీర్చి దిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఈ ఈ రంజిత్‌రెడ్డి, డిఈ నవీన్, ఏఈ సిహెచ్ .రంజిత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఒక్క పూట పనిని అనుమతించాలి

- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు రవి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఒక్క పూట పనిని అనుమతించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి కోరారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరిగిన దృష్ట్యా కార్మికులు ఎండ వేడితో అనారోగ్యానికి గురై ప్రాణాపాయ స్థితి ఏర్పడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శరీరంలో నీటి నిల్వలు తగ్గిపోయి అనేక అవస్థలు పడే ప్రమాదం ఉంది. కాబట్టి వేసవికాలం ముగిసే వరకు వారికి ఒక్క పూట పనిని అనుమతించాలని కోరారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం మధ్యాహ్నం 12 గంటల వరకు పనివేలను మార్చాలని అన్నారు. ప్రతి కార్మికుడికి మజ్జిగ ప్యాకెట్స్‌తో పాటు ఎండ నుండి రక్షణ పరికరాలను కార్మికులకు అందించాలని ఆయన కోరారు. ఏప్రిల్ 14 నుండి పనివేళలో మార్పులు చేస్తూ ఒక పూట పనికి అనుమతి నిస్తున్నట్టుగా మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు ఏర్పుల మహేందర్, యూనియన్ తొర్రూరు అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, నాయకులు మాచర్ల మురళి, మంగళపెల్లి యాకయ్య, మహేష్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సేలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అంగన్వాడి సేవలను గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఎసిడిపిఓ ఇందిరమ్మ అన్నారు. మండలంలోని ఖానాపురం గ్రామంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అంగన్వాడీల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి సెంటర్లలోనే పౌష్టిక ఆహారం అందుతాయన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ గౌసియా, అంగన్వాడి టీచర్, గర్భిణులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం

గత మూడు రోజులుగా అకాల వర్షాలు, భారీ గాలి దుమారం వలన మండలంలో అనేక చోట్ల వరి, మొక్కజొన్న, మిర్చి, మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. నష్టపోయిన పంటలను ఆ సంఘం మండల కార్యవర్గ ప్రతినిధి బృందం బుధవారం మండల పరిధిలోని బాలాజీపేట గ్రామ పంచాయతీలో పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, జిల్లా నాయకులు రామచంద్ర మురళి, గుండెబోయిన లింగమల్లు, నరాల ఐలయ్య, వల్లాల బిక్షం, నిమ్మరబోయిన మల్లేశం, ఎర్రమళ్ళ పెద్ద వెంకన్న, ఈడబోయిన వీరభద్రం, కట్ల ఎర్రయ్య, ఎలగందుల సీతయ్య, కొత్త సీత పాల్గొన్నారు.

తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం


నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోనిఆర్టీసీ డిపో సమీపంలో బుధవారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. తొర్రూరు పట్టణంలో ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన బస్సును వెనుక నుండి లారీ వచ్చి ఢీ కొట్టింది.ఆ సమయంలో స్కూల్ బస్సులో ఐదుగురు విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. స్కూల్ బస్సులో ఎక్కువ మంది విద్యార్థులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో సురక్షితంగా బయటపడ్డ ఐదుగురు విద్యార్థులు. బస్సులో ఎక్కువమంది విద్యార్థులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సంఘటనపై పోలీసులు ఆరాధిస్తున్నట్లు సమాచారం.

రాంజీ గోండ్‌కు ఘన నివాళులు

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ అధ్యక్షతన ఆదివాసుల కోసం బ్రిటిష్-నిజాంలను ఎదిరించి పోరాడిన గోండ్ వీరుడు రాంజీ గోండు 165 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడారు. రాంజీ గోండ్ పోరాట పటిమను చుసిన బ్రిటిష్-నిజాం లు నిర్మల్ కలెక్టర్‌తో కుట్రపన్ని దొంగ చాటున పట్టుకొని కడదాక పోరాడిన రాంజీ గోండుతో సహా 1000 మందిని పట్టుకొని నిర్మల్ నడిబొడ్డున ఉన్న ఊడల మర్రి చెట్టుకు 1860 ఏప్రిల్ 9న ఉరి తీశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, ఈక నాగేశ్వరరావు, ప్రశాంత్, మల్లెల సారయ్య, భాస్కర్, శ్రీను బాబు, నగేష్, సుదర్శన్, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు, వాసం వీర స్వామి, వట్టం సాయిలు, జెజ్జరీ శివ క్రిష్ణ, పూనేం రామచందర్, పెనక ప్రభాకర్, సమ్మయ్య, నరసింహారావు, రామస్వామి, నరేష్, బాబురావు, దేవేందర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి




మండలంలోని కల్లెడలో పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యువత సన్మార్గంలో నడవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు మెలకువలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్,పోలీస్ కళాజాత బృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే చేసిన ఉపాధ్యాయులకు ఓడి సర్టిఫికెట్లు అందించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గత సంవత్సరం నవంబర్ నెలలో ఇంటింటి సమగ్ర సర్వే చేసిన ఉపాధ్యాయులకు ఓడి సర్టిఫికెట్లు ఇప్పించాలని కోరుతూ బుధవారం పర్వతగిరి మండల అభివృద్ధి అధికారి శంకర్ నాయక్‌కు డిటిఎఫ్ పర్వతగిరి మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు మహంకాళి రామస్వామి ప్రధాన కార్యదర్శి బోలుగొడ్డు శ్రీధర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరు నెలలు గడిచినప్పటికీ రెమ్యూ నరేషన్ చెల్లించక పోవడం చాలా దారుణమని డిటిఎఫ్ పర్వతగిరి మండల శాఖ అధ్యక్షుడు మహంకాళి రామస్వామి విమర్శించారు. ఇప్పటికైనా ఆ పారి తోషకం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు గుగులోతు కిషన్, సలుగు రవీందర్ పాల్గొన్నారు.



ఆస్తిపన్నుపై రాయితీని సద్వినియోగం చేసుకోండి

- మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి ప్రభుత్వం ఐదు శాతం రాయితీ ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటో తారీకు నుండి ఏప్రిల్ 31వ తారీకు వరకు తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్నుపై 5శాతం పర్సెంట్ రేబిట్ ఉందని తెలిపారు. పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆస్తిపన్ను వసూళ్లతో ఆదాయం పెరిగితే అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండదన్నారు. కావున పట్టణ ప్రజలందరూ ఈ ఐదు శాతం రెబీట్ నూ సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్
బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని పీక్ల తండా, క్యాంపు తండా, నారాయణపురం గ్రామాల్లో వడగండ్ల వర్షంతో నష్టపోయిన వరి,మొక్క జొన్న పంటలను ఎమ్మెల్యే డా.భూక్యా మురళీనాయక్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు నష్టపరి హారాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, పంటలను అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులు అధైర్య పడ వద్దని అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ భరోసా ఇచ్చారు. పీక్ల తండా గ్రామపంచాయతీ వాచ్యతండాలో అకాల వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను,బాధిత కుటుంబాలను పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి



మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,మాజీ టీపీసీసీ సభ్యులు దస్రు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి దయాకర్, డైరెక్టర్ గుగులోత్ వీరన్న నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా యూత్ నాయకులు గుగులోత్ నరేష్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో గోనెసంచి టార్పల్లను అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.ధాన్యం క్వింటాలుకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2,320, సాధారణ రకానికి రూ.2300 అందిస్తుందని తెలిపారు.రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు. తొర్రూరులో గత యాసంగిలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 1.13 లక్షల బస్తాలను కొనుగోలు చేసి రూ. 9.96 కోట్లు అందించిందని తెలిపారు. సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. యువ వికాసం పథకం యువతకు ఎంతో ఉపయోగమన్నారు. దోనబండ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తొర్రూరులో



మినీట్యాంకు ఏర్పాటుకు రూ.5కోట్లు చేయించామని తెలిపారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు పాపిరెడ్డి,టీకు నాయక్,వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మహిళ మండల నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, గంజి విజయపాల్‌రెడ్డి, పెదగాని సోమయ్య చాపల బాపురెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ సాగుతో అధిక ఆదాయం

పట్టు పరిశ్రమ శాఖ ఉపసంచాలకులు ముత్యాలరావు

నవతెలంగాణ-మహబూబాబాద్

మల్బరీ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చు అని పట్టు పరిశ్రమ శాఖ ఉపాసనకులు ముత్యాలరావు అన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, డోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2 ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం పొందుతున్నారన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ల మార్కెటింగ్ వరకు రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులును వివరించారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లా పట్టుపరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు



అవగాహనలో బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, డోర్నకల్, మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాలరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉద్యాన వన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని సూచించారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం పొందుతున్నారన్నారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం,మహబూబాబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ, పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

దేశమంటే మనుషులు.. మతాలు కాదు

ప్రొఫెసర్ డాక్టర్ ఖలీద్ ముబషీర్ జాఫర్

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశమంటే మట్టికాదు.. దేశమంటే మనుషులు అని గురజాడ భారతదేశం ఔన్నత్యాన్ని ఎప్పుడో చాటి చెప్పినారని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రొఫెసర్ ఖాలీద్ ముబషీర్ జాఫర్ మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రామాస్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగిన జమాతే ఇస్లామి హింద్, మహబూబాబాద్ శాఖ నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ సబికులను ఉద్దేశించి అన్నారు. జమాతే ఇస్లామీ హింద్ ప్రజల మధ్య కులమతాలకతీతంగా సోదరతత్వాన్ని, మానవీయతను, శాంతిని పెంపొందించడానికి కృషి చేస్తున్నదని తెలిపారు. దివ్య ఖురాన్ సమస్త మానవాళికి మార్గదర్శకమని తెలిపారు. మతం ఒక జీవన విధానం అని, దానిని ఏవిధంగా ఆచరణలో పెట్టడం ద్వారా సంపూర్ణ మానవులుగా గుర్తింపబడుతామో ఆయా మతాల దివ్య గ్రంథాలు సూచిస్తున్నాయని, అన్ని మత గ్రంథాలు తమ సారాంశంలో ప్రజల మధ్య ప్రేమానురాగాలకు మాత్రమే స్థానాన్ని కల్పించాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ తక్కలపల్లిరవీందర్రావు మాట్లాడుతూ ఈద్ మిలాప్ కార్యక్రమం ఆయా మతాల ధర్మాలను పరస్పరం పంచుకోవడానికి సరైన వేదిక అన్నారు. అన్ని మతాల ధర్మాలపై సరైన అవగాహన ఏర్పరచుకోవడానికి, తద్వారా శాంతి పెంపొందించడానికి ఈలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడుతాయని అన్నారు. రాజకీయాలు మతాలలోకి ప్రవేశించి, తమ స్వార్థ



ప్రయోజనాల కోసం ప్రజల మధ్య విద్వేషాలను పెంపొందించడం , తద్వారా తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, సహనాన్ని పాటించాలని, సోదరభావాన్ని పెంపొందించుకుని, మతసామరస్యాన్ని పాటిస్తూ శాంతియుతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సత్తార్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్ , డా వెంకట్ రాములు, డా" నెహ్రూ నాయక్ , మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నింగ్ వెంకన్న, మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు రవీందర్‌తో పాటు, జెఐహెచ్. సభ్యులు రహీం ఇమాముద్దీన్, ఇస్మాయిల్, జానీ, అస్లామ్ పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి

నవతెలంగాణ-మహబూబాబాద్

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాలను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ రవి అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్లో జరుగుతున్న ఆరోగ్య సేవలు ముఖ్యంగా గర్భిణుల నమోదు 12వారంలో చేయాలని, గర్భిణులను మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్‌లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పంపించాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ అన్ని కూడా సర్వీస్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయుష్మాన్ ఆరోగ్యం మంది సెంటర్‌లో జరిగే సేవలు అన్ని ముందంజలో ఉంచాలని కోరారు. పుట్టిన దగ్గరి నుంచి ఐదు ఏండ్ల పిల్లలందరికీ కూడా టీకాలు అందరికీ పడేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవీ రాజు, గీత, డిడియం సౌమిత్, రాజ్‌కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన అనుమాండ్ల శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబ సభ్యులకు బుధవారం అయ్యప్ప కుటీరం కమిటీ సభ్యులు కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఒక క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కుటీరం సభ్యులు పాల్గొన్నారు.

గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

నవతెలంగాణ-తొర్రూరు

కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని సిపిఐ, సిపిఐ (ఎం) పార్టీల నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు ,ఎండి యాకూబ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో సిపిఐ, సిపిఐ (ఎం) నాయకులు గాంధీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వర రావు, సిపిఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు 41శాతం తగ్గినా భారతదేశంలో వంటగ్యాస్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్య తరగతి ప్రజలను దోపిడీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు ఓమా బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, ఘనపురం లక్ష్మన్ , సిపిఐ (ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, జమ్ముల శీను, ధరావత్ యాకన్న, కొత్త వెంకటరెడ్డి, కాంతం, యాదగిరి, మధుబాబు, ఏఐటీయూసీ నాయకులు సూరబోయిన వీరన్న, ముద్రబోయిన వెంకన్న, బొల్లు వెంకన్న, దూడయ్య, నూకల సోమన్న తదితరులు పాల్గొన్నారు.




కేసముద్రం రూరల్ : పేదలపై పన్నులు సంపన్నులకు రాయితీలు నరేంద్ర మోడీ నయా వంచన పాలన సాగుతుందని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న తీవ్రంగా విమర్శించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంల్ మాస్‌లైన్ కేసముద్రం సంయుక్త మండల కార్యదర్శి పైండ్ల యాకయ్య, డివిజన్ నాయకులు ఆవుల కట్టయ్య,కందాల రంగయ్య,ఈరల్లి మల్లేశంతో పాటు జిల్లా నాయకులు జంపాలరామ్ ప్రసాద్, కే సుజాత, ఉప్పమ్మ పాల్గొన్నారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవ తెలంగాణ-బయ్యారం

ఎదురు ఎదురుగా వస్తున్న కారు, ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెంది, పలువురికి గాయాలైన సంఘటన బుధవారం మండల పరిధిలోని నామాలపాడు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నామలపాడు గ్రామ సమీపంలో సారపాక గ్రామం నుండి తన స్వగ్రామం గూడూరు వెళ్తున్న సోక్కం నాగేశ్వరరావు అను అతను తన ద్విచక్ర వాహనం పై తన భార్య సునీత, కొడుకు ప్రజ్వాల్ ను తీసుకొని గూడూరు వెళుతుండగా నామలపాడు గ్రామ సమీపంలో మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు వస్తున్న కారేపల్లికి చెందిన కారు డ్రైవర్ గుగ్గిల రామయ్య అతివేగం అజాగ్రత్తగా నడుపుతు సోక్కం నాగేశ్వరరావు బైక్ ని ఢీకొట్టడంతో నాగేశ్వరావు, అతని భార్య కుమారునికి గాయాలు కాగా 108 అంబులెన్సులో మహబూబాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకోని వెళ్లగా చికిత్స పొందుతూ సోక్కం నాగేశ్వరావు(43) మృతి చెందాడు. మృతుడి భార్య సునీత, కుమారుడు ప్రజ్వల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. మతుడి మామ చిన్న రామయ్య ఫిర్యాదు మేరకు డ్రైవర్ గుగ్గిల రామయ్యపై ఎస్సై కొగిల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.



నిరాశ్రయులకు బియ్యం, నగదు పంపిణీ

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని పిక్లాతండా శివారు బోడగుట్ట తండా ఆవాసంలో ఇల్లు కూలి నిరాశ్ర యులైన రెండు కుటుంబాలకు అక్కడి పాఠశాల ఉపాధ్యాయులు బియ్యం, నగదు పంపిణీ చేశారు. గాలి దుమారంతో రేకుల ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన గుగులోతు కల్పన, బానోతు సురేష్ కుటుంబాలకు చేరో 5 కిలోల చొప్పున 50 కిలోల బియ్యం ప్రధాన ఉపాధ్యాయులు డి.వి. రమణ వారి తల్లి ధర్మపురి ప్రమీల జ్ఞాపకార్థం అందించారు. అలాగే నగదు రూపాయలు 516లను ఉపాధ్యాయుడు గనె యాదగిరి తాత్కాలిక అవసరాల కోసం అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గుగులోతు నీల గ్రామ కారోబార్ గూగులోతు నరేష్ రావుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల విరాళం అభినందనీయం

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని సాదిరెడ్డిపల్లి గ్రామం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకములు, ఆట వస్తువులు, ల్యాబ్ పరికరాలు, సౌండ్ సిస్టం తదితర వస్తువులు పాఠశాల కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి సభ్యులు చల్ల నారాయణరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించి గొప్ప మనసును చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ పులసం పాపయ్య, ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు లింగయ్య, జంపయ్య, హరినాదం, రమేష్, రవి, రమ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టు కుటుంబానికి ఎస్సై ఆర్థిక సాయం

నవతెలంగాణ పెద్దవంగర

మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు కందుల శ్రీశైలం తండ్రి సోమయ్య (82)ఇటీవల వృద్ధా ప్యంతో మృతి చెందారు. బుధ వారం శ్రీశైలం కుటుంబ సభ్యులను ఎస్సై క్రాంతికిరణ్ పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కందుల కొమురయ్య, మల్లేష్, పోలీసులు విజయ్ భాస్కర్, సుంకరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బాలవికాస అనుబంధ సంస్థ అయిన జనవికాస ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివెంద్రం ధాత,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చాలివేంద్రాలు పెట్టించడం జరిగిందని అ న్నారు. బాలవికాస సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ దేవేందర్,బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం. రమ,కారొబార్ బుచ్చిలింగం, వల్లపు రాఘవులు, సుధాకర్, రమేష్, రాము, బాలవికాశ మహిళలు, రేష్మ, సరిత, రమ్య, యమున, అర్చన, గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 6
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం ఏప్రిల్ 10, 2025

కస్తూర్బా హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-మహాదేవపూర్
అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పలిమెల మండలం పంకెన గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో బుధవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ కళ్యాణి పాఠశాలను సందర్శించి విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలుంటే సమీప ప్రభుత్వ ఆస్పత్రిలో చూపించుకో వాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీష్ ఖన్నా, ఎంఎల్ లక్ష్మి హెచ్‌వి సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ బ్యాలా, శ్రీలత. ఏఎన్ఎంలు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు సమ్మక్క, సుజాత, ఆశాలు పాల్గొన్నారు.

సూరారం అంబటిపల్లి గ్రామాల్లో బడిబాట



నవతెలంగాణ-మహాదేవపూర్
మహాదేవపూర్ మండలంలోని సూరారం అంబటి పెల్లి పాఠశాల ఉపా ధ్యాయులు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్య మైన విద్యతోపాటు పౌష్టికాహారం, వారానికి మూడు కోడిగుడ్లు, ఉచితంగా యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని, ఈనెల 8 నుండి 22 వరకు ఈ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సూరారం హై స్కూల్ హెచ్ఎం పురుషోత్తం రెడ్డి, అంబటిపల్లి ఇన్చార్జి హెచ్ఎం భజన నాయక్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చల్ల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వంట సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్
మహాదేవపూర్ మండలంలోని సూరారం ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం పురుషోత్తం రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన వంటపాత్రలను బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు గోపికష్ణ, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పోర్ట్స్ కల్చరల్ ప్రోగ్రాం

నవతెలంగాణ-మహాదేవపూర్
మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రేపు స్పోర్ట్స్ కల్చరల్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ విజయకుమార్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో విద్యార్థులు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

జెడ్పీహెచ్ఎస్‌ను పలువురు విద్యార్థులు సందర్శన



నవతెలంగాణ-గణపురం
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గణపురం ఎంపీపీఎస్, నగరంపల్లి, కర్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు బుధవారం ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ లోని సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ గ్రంథాలయం, క్రీడా పరికరాలు తదితర అంశాలను విద్యార్థులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య హాజరై మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తాయన్నారు. విద్యా ర్థులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

అంగన్‌వాడీ టీచర్లు



నవతెలంగాణ-మల్హర్‌రావు
గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, సరోజన, రమ, భారతి రజిత, అలాగే నాచారం గ్రామంలో సెంటర్-2లో టీచర్ విజయ సూచించారు. పోషన్ పక్వాడా‌లో భాగంగా బుధవారం మం డలంలోని పెద్దతూండ్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువులు కొలిచారు. ఇంటింటా తిరుగుతూ తల్లిపాల ఆవశ్యకతపై గర్భి ణులు, మహిళలు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడారు. అంగన్‌వాడీల్లో అందజేస్తున్న బాలామతం, కోడిగుడ్లు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. గర్భిణులు, మహిళలు, చిన్నారులకు ఆరోగ్య కరమైన, పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషన్ పక్వాడా ఉద్దేశ్యమన్నారు. రెండేళ్లలోపు పిల్లల పెరుగుదల,పర్యవేక్షణ,సంరక్షకులతో కలిసి అంగన్ వాడి కేంద్రాల్లో అవగాహన కల్పించారు.

కొత్తూరు బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- ములుగు
ములుగు మండలం కొత్తూరు గ్రామంలో కొత్తూరు బస్ స్టాప్ వద్ద ఎండాకాలం దృష్ట్యా ప్రయాణికులకు , బాటసారులకు దాహార్తి తీర్చేందుకు గ్రామపంచాయతీ సహకారంతో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ దేవుని గుట్ట ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి మోటపోతుల కృష్ణకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండెబోయిన రవిగౌడ్, కిషన్ ,లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ దేవుని గుట్ట సభ్యులు కిషన్ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-మంగపేట
నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్‌లో ఆ యూనియన్ మండలశాఖ అధ్యక్షుడు బోడ జయరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1971 ఏప్రిల్ 9వ తేదీన ఆవిర్భవించిన ఎన్ఎస్‌యుఐ దేశవ్యాప్తంగా విద్యార్థుల స మస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి సూచన మేరకు మండలంలో ఎన్ ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయోరి యానయ్య జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, వర్కింగ్ కమిటీ మండల శాఖ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపల్లి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి కేసులో 20ఏండ్ల జైలు, జరిమానా..

నవతెలంగాణ-మహాదేవపూర్
మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన గౌరవేణి అర్జున్(27) 2020లో మండలానికి చెందిన బాలికపై లైంగికదాడి చేసినందుకు గాను అత నిపై అత్యాచారం, ఫోక్సో చట్టం కింద అప్పటి మండల ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఎస్సై రాజు కేసు నమోదు చేయ గా కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత జిల్లా అడిష నల్ ఎస్పీ బి కిషన్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేశారు. కేసు విచారణలో నిందితుడు అర్జున్‌పై నేరం రుజువు అయింది. దీంతో భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయ మూర్తి పి నారాయణబాబు నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.15,000 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు ఇచ్చారు. ఈ కేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసనింగ్ ఆఫీసర్. వెంకన్న ఏఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టుకానిస్టేబుల్ రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవంతం గా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్‌లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి దానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డిని, సీఐ నాగార్జున రావు, అడవి ముత్తారం ఎస్ఐపి. మ హేందర్ కుమార్‌ను, కోర్టు లైసనింగ్ ఆఫీసర్, కోర్టు పీసీలను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

రూ.2లక్షల ఎల్‌ఓసీ మంజూరు

నవతెలంగాణ-మల్హర్‌రావు
మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అండగా నిలుస్తూ ఎల్‌ఓసిలు మంజూరు చేయిస్తూ భరోసా కల్పిస్తున్నారు. ఇందుకు నిదర్శనమే మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సామల లత అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకపోయారు. స్పందించిన మంత్రి సిఎంఆర్ఎఫ్ ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల కోసం రూ.2 లక్షల ఎల్‌ఓసిని హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఇప్పించారు. అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు సామల సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల
నైన్‌పాక గ్రామంలో నల్లబెల్లి మల్లమ్మ, జూకల్ గ్రామంలోని అన్నం కొమురయ్య, తాడిశెట్టి లక్ష్మి , నవాబుపేట గ్రామ కారోబార్ జిల్లాల కుమార్ వివిధ కారణాలతో మృతిచెందారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి పరామర్శించారు.నైన్‌పాక గ్రామశాఖ అధ్యక్షుడు తొట్ల రాజయ్య, కంకనాల శంకర్, పాలడుగుల రఘుపతి, బిక్కనూరి విజయ్, జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర నరేందర్, మండల ఉపాధ్యక్షుడు దొంతి రాంరెడ్డి, రేగురి స్వామిరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, నాగరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గణపురం
మండలంలోని సీతారాంపురం గ్రామంలో మల్లారపు రజిత, శ్రీను పుత్రిక వివాహానికి బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. గ్రామ కమిటీ అధ్యక్షులు పిట్ల రంజిత్, ఎస్‌టి సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేకల పూర్ణచందర్, మైనార్టీ సెల్ గ్రామ అధ్యక్షులు ఎస్‌డీ జాఫర్, గ్రామ యూత్ అధ్యక్షులు సాంబరాజ్ దేవేందర్, పసుల రంజిత్, మండల సీనియర్ నాయకులు మారనేని ఉపేందర్‌రావు, గొట్టాముక్కుల శ్రీనివాస్ రావు, విడిదినేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం



నవతెలంగాణ -ములుగు
పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపి మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు అధ్యక్షతన బుధవారం మండల క్రియాశీల సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. సిరికొండ బలరాం పాల్గొని మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలలో నరేంద్ర మోడీ ఎన్నో పథకాలు తీసుకొచ్చారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునేలా కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. చలో గావ్ అభియాన్ చలో బస్తి అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రతి క్రియాశీలక సభ్యుడు ఒక్కొక్క ఊరిని ఎంచుకొని ఆ ఊరిలో పర్యటించాలని అన్నారు. ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రచారి, ఉపాధ్యక్షులు ఏసుగు రవీందర్ రెడ్డి, జినుకుల కృష్ణకర్ రావు, కార్యాలయ కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దండిగ వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బై కాని మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి.

చిట్యాల: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని బీజేపీ వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, మండల సీనియర్ నా యకుడు గుండ సురేష్, సంపత్, రవీందర్, మహేష్,శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి : చల్లా నారాయణరెడ్డి

మల్హర్‌రావు : అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కార్యకర్తలు సంయుక్తంగా ఉంటూ ఘనంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ భవనంలో మండల అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పటేల్ అధ్యక్షతన క్రియాశీల బీజేపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తాను చాటాలని సూచించారు. బీజేపీ నాయకులు సభావట్ నాగరాజు, లింగన్నపేట అశోక్,గంగాధర్ సమ్మయ్య,తోటపల్లి మహేందర్ రెడ్డి, రాళ్ల బండి ప్రశాంత్, తిరుపతిరెడ్డి, రాకేష్, నిశాన్, సతీష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, రాజయ్య, అక్కల రమేష్ ఉరుకొండ పవన్ పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మహాదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం క్రియాశీలక సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి హాజరై మాట్లాడారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా ప్రజలలో పార్టీని ఎలా బలోపేతం చెయ్యాలో దిశ, నిర్దేశం చేశారు. త్వరలో మండల కమిటీ నియమిస్తున్నట్టు చెప్పారు. మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్, మాజీ అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డి, బొల్లం కిషన్ బీజేపీ నాయకులు చల్ల జనార్దన్, ఐలయ్య, సాయి, రామయ్య, శ్యామ్, రాకేష్, సాయి పాల్గొన్నారు.